# FELLOWSHIP
# (సహవాసము)

క్రీస్తు సమాధానమునందు మనము కలిసియుండుట ఎంత సంతోషము! మానవులందరిపట్ల సమాధానకరమైన హృదయము, మనస్సుగల ఒక అవగాహన కలిగియుందుము. ఆయన సిలువ వేయబడినట్లు మనకు తెలియును. ఆయన పునరుత్థానుడని మనకు తెలియును. మన ప్రభువు, రక్షకుడునైన యేసు క్రీస్తు ద్వారా మనము దేవునితో సమాధానము కలిగియున్నాము. దీనిని మనము నమ్మి, ఉపదేశించుచున్నాము. క్రీస్తు మన కొరకు సిలువలో సంపాదించిన సమాధానము ద్వారా మనము దేవునితో సమాధానము కలిగియున్నాము.

మనము విశ్వాసముద్వారా దేవునితో సంబంధం కలిగియుండుటయే గాక, సంఘమునందు ఒకే విశ్వాసం గలవారమై ఒకరితో ఒకరము సంబంధము కలిగియున్నాము. దేవునితో మనము సమాధానము కలిగగియున్న విధముగా ఆయన సంఘమునందు ఒకరితో ఒకరము సమాధానకరమైన బాంధవ్యము కలిగియున్నాము. పౌలు ఎఫ్‌సి 4:1 లో చెప్పినట్లు " మీరు సమాధానమను బంధముచేత ఆత్మకలిగించు ఐక్యమును కాపాడుకొనుట యందు" శ్రద్ధ గలిగినవారై యుండవలెను.

ఆత్మయందు మనము కలిగియున్న ఈ ఐక్యత సంఘము నందు దేవుని వాక్యమందలి సత్యమును, పరిశుద్ధతను అంగీకరించుట, ఉపదేశించుటను చూపించుచున్నది. మనము కనబడునట్టి సంఘ శరీరంగా ఏర్పడి, లూథరన్ ఒప్పుకోలు అను సంఘము ఆయన కొరకు, ఆయన రాజ్యము కొరకు కలిసి పనిచేయుచున్నది. మన ఐక్యత పూర్తిగా దేవుని వాక్యముపై ఆధారపడియున్నది. మనము తప్పు బోధను, అబద్ధ బోధకులను సహించము. "మనము ఒకే ఆత్మలో స్థిరముగా నుండవలెనని, ఒకే భావముతో సువార్త యొక్క విశ్వాస పక్షమున పోరాడుచున్నాము." ఫిలిప్పి 1:27. నిజమైన సువార్త సంబంధమైన ఐక్యత దేవుని వాక్యము బోధించు ఒప్పందము మీద ఆధారపడిన ఐక్యత కాదు. ఆయన కొరకు పనిచేయు గుంపునతో కలిసి ఆయనను ఆరాధించుటకు, కలిసి ఏదైననూ మత సంబంధమైన అభ్యాసము చేయుటకు, ఆయన వాక్యము ఏమి ఉపదేశించునో దానియందు ఒప్పందము కలిగియుండవలెను. "సహోదరులారా! మీరందరు ఏకభావముతో మాటలాడవలెననియు, మీలో కక్షలు లేక, ఏకమనస్సుతోను,ఏకతాత్పర్యముతోను, మీరు సన్నద్ధులై యుండవలెననియు, మన ప్రభువైన యేసు క్రీస్తు పేరట మిమ్మును వేడుకొనుచున్నాను. 1 కొరిం 1:0. దేవునియందు మన సంఘములో ఐక్యత దేవుని వాక్యము ఉపదేశించు దానిని ఒప్పుకొనుటయందే ఆధారపడియున్నది. గాని దానికంటే ఎక్కువగాని, తక్కువగాని కాదు.

ఆరాధన, ప్రార్థనలు, బోధ మరియు వాక్య పరిచర్య కానుకలు, సంఘ పరిచర్య మొదలగు అన్ని విధములుగా మత సంబంధమైన సహవాసమును కొనసాగించుచూ దేవుని వాక్యప్రకారము మన ఉపదేశము ఉండవలెనని ఒప్పుకొనుచున్నాము.

మనము మన సంఘములో అబద్ధ బోధను సహించము ఎందుకనగా దేవుడు అంగీకరించవద్దని చెప్పెను. ఒకే ఒక అబద్ధ బోధయైననూ, అది అంగీకరించబడదు. ఎందుకనగా పౌలు చెప్పినట్లు "పులిసిన పిండి కొంచెమైన ముద్దంతయు పులియజేయును." గల తీ 5:9. మనము స్థిరముగానుండి లేక దేవుని వాక్యమందు నడుచుకొ-నుచు అబద్ధ బోధను గూర్చి జాగ్రత్తగా నుండవలెనని మన ప్రభువు బోధించెను. మనము అబద్ధ బోధను సహించని విధముగానే అబద్ధమును బోధించు వారిని లేక వేరొకమాటలో అబద్ధ బోధకులను సహించము.

మనము అబద్ధ బోధలను అనుమతించము గనుక మన సంఘములో అబద్ధ బోధకులను అనుమతించము మరియు అబద్ధ బోధకుల మత సహవాసమును అనుసరించువారిని, అబద్ధ బోధ గల సంఘములను, సంస్థలను అనుమతించము. సువార్త చాలా స్పష్టముగా మనకు హెచ్చరిక చేయుచున్నది. "సహోదరులారా! మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా భేదములను ఆటంకములను కలుగజేయు వారిని కనిపెట్టి యుండుడని మిమ్ములను బతిమాలుకొనుచున్నాను. అట్టివారు మన ప్రభువైన క్రీస్తుకు కాక, తమ కడుపునకే దాసులు, వారు ఇంపైన మాటల వలనను నిష్కపటుల మనస్సులను మోసపుచ్చుదురు. "రోమా 16:16-18" మరియు అబద్ధ ప్రవక్తలు ప్రజలలో ఉండిరి. అటువలెనే మీలోను అబద్ధ బోధకులుందురు. వీరు తమ్మును కొసిన ప్రభువును కూడా విసర్జించుచూ ---- నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుదురు."2 బే 2:ı

మనము ఎవరిని అంగీకరింతుమో, వారితోనే కలిసి ప్రార్థించవలెను. మన బోధకులను తప్పు గల ఇతర సంఘములతో పాలివారిగా నుంచరాదు. మన కానుకలను స్వచ్ఛమైన వాక్యము బోధించుటకు, ఉపదేశించుటకు యిచ్చెదము గానీ, తప్పును మరచిపోయి వ్యాప్తి చేయుటకు కాదు. మనందరము కలిసి వాక్యమును చదువుదుము. ప్రభువు శరీరమును ఆయన రక్తమును తీసికొనుటకు మనము కలిసి మోకరించుదుము. ఎందుకనగా పశ్చాత్తాపము యొక్క విశ్వాసమునందు మనమందరము ఐక్యపరచబడియున్నాము. మనము ఇతర సంఘములలో ప్రభురాత్రి సంస్కారము తీసికొనము ఎందువలననగా వాటిని మనము

అంగీకరించము. మన ఉపదేశకునితో లేక బోధకులతో కలిసి ఆరాధింతుము. ఎందువలననగా వారు మనకు కేవలము దేవుని వాక్యమునే బోధింతురు. ఆ తప్పు బోధ కొంచెమైనను, అది కొంచెము పులిపిండియైననూ, ముద్దంతయు పులియజేయును. బోధించుటకు, నేర్పించుటకు మనముదేవుని వాక్యమును సంపద వలె పట్టుకోనవలెను.

అది ఎంత ప్రమాదకరమైన తప్పో గుర్తుంచుకొనండి. అందువలన మనము దానిని సహించము, క్షమించము, దానిని అంగీకరించు వారిని అంగీకరించము. ఒకవేళ మురికినీటిని, మంచినీటిని మీరు కలిపిన యెడల మీరేమి పొందగలరు? మురికినీరే, మీరు త్రాగుటకు వేటికి ప్రాధాన్యతనిత్తురు? బహుశా మంచినీటికే. దేవుని పరిశుద్ధ వాక్కు మంచినీరు వలె వుండి అది త్రాగుట వలన ఆరోగ్యమును, శక్తిని కలిగించును. తప్పు బోధ మురికి నీటి వలె వున్నది. మీరు మురికి నీటిని కొంచెమే మంచి నీటికి కలిపినచో మీకిక మంచినీరు వుండదు. అబద్ధ బోధ దీని వలె వుండును.

దేవుని వాక్యము గూడా హెచ్చరికచేసి బోధించవలెను. దేవుని వాక్యమునుండి ఏది మంచిదో ఏది చెడ్డదో బోధించుట మన పనియైయున్నది. మనము తీర్పు తీర్చగూడదు. జీవితములోని ప్రతిభాగమును ఏది మంచిదో, ఏది చెడ్డదో దేవుని వాక్యము తీర్పు తీర్చును. దేవుని వాక్యమునుండి కొంచెమైననూ ఏరుకొని చెప్పుటకు ధైర్యముండవలెను. వెదకుటకు, వ్యాపింపజేయుటకు బహిరంగముగా బోధించుటకు, విశ్వసించుటకు దేవుడు తన వాక్యమునంత మనకిచ్చెను.

దేవుని వాక్యం నుండి దేనిని తీసివేసినా కేన్సర్ వలె బలహీన పరచును. పౌలు గూడా అబద్ధ బోధను కేన్సర్‌తో పోల్చెను. ఒక వ్యక్తికి కేన్సర్ సోకినపుడు అతనికి మరణము సంభవించును. తప్పు బోధ అట్లే మృతమైనది. ఆరోగ్యమైన దేహమును కేన్సర్ పాడు చేసినట్లు, తప్పు బోధ సత్యమును పాడుచేయును. కేన్సర్ ప్రారంభములో కనబడదు. తప్పుబోధ గూడా అట్లే యుండును. అది ప్రారంభములో చాలా ప్రమాదకరమైనదిగా కనబడదు. అది సత్యమును కొట్టుకొని పోజేసి, చాలా చాలా ప్రమాదకరమైనదిగా మారును.

మనము ఈ కడవరి సమయములో నివసించుచుండగా, సాతాను మన విశ్వాసము చెరుపుటకు ఇట్టి నీచకార్యము చేయును. అది మన విశ్వాసమునకు ఆధారమైన వాక్యమును చెరుపుటకు ప్రయత్నించును. అతడు మనకు శత్రువైయుండి తప్పు బోధ అను విత్తమును విత్తి, వృద్ధిపొందించి, వేరుపారునట్లు చేసి దాని విషమును వ్యాపింపజేయును. ఆయన వాక్యమునందలి సత్యమునకు కట్టుబడి ఆ సత్యమును వ్యాపింపజేయుటయే ఆ విషమునకు విరుగుడైన మందు. మన విశ్వాసమును వృద్ధి పొందించు సత్య ఉపదేశము ఎక్కడ వున్నదో ఆ సంఘములోనే మన ఆరాధన వుండవలెను. అట్టి వాక్యోపదేశమునకు భోదకు మన సహకారమందించవలెను. అందువలన అనేకులు క్రీస్తును గూర్చి సత్యము తెలిసికొని, పాపమునుండి, తప్పు బోధనుండి, సాతానునుండి విడిపించబడుదురు. క్రైస్తవ్యమునకు నిజముగా బాధ కలిగించు తప్పు బోధలనుండి విడిపించబడునట్లు మన సంఘము కొరకు మనము కష్టపడి పనిచేయవలెను. ప్రియరక్షకా! ఈ తరువాతి కాలమునకు నీ వాక్యమును మా కొరకు భద్రపరచుము.

ఇప్పుడు ఓర్పునకు, ఆదరణకు కర్తయగు దేవుడు మీరేకభావము గలవారై, యేసుక్రీస్తు చిత్త ప్రకారము ఒకరితో ఒకరు మనస్సు కలిసిన వారై, ఒకే స్వరముతో మన ప్రభువైన యేసుక్రీస్తు తండ్రియైన దేవుని మహిమ పరచునట్లు అనుగ్రహించును. రోమా 15:5-6.